
విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
ఆదివారం /జూన్ 11 / 2023
https://vijayamdaily.com



## భట్టి ప్రతి అడుగు
# ప్రజా సమస్యపైనే

- విజవంతంగా వేయి కిలోమీటర్లు ముగిసిన పీపుల్స్ మార్చ్
- సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్కకు అభినందనలు
- నాడు వైఎస్ఆర్ నేడు భట్టి
- ప్రతి ఆలోచనా ప్రజా సంక్షేమం కోసమే
- ఖమ్మం డిసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మధిర శాసన సభ సభ్యులు, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గం పిప్పిరి మండలం నుండి మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతంగా వేయి కిలోమీటర్లు చేరుకుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ జోడోయాత్ర స్పూర్తితో సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలుపెట్టారని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యక్తిగా సిఎల్పీ హెూదాలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయడం జిల్లాకే గర్వకారణమని అన్నారు.

➤ వివరాలు 03లో..



## రాష్ట్రంలో సుపరిపాలన అందించాలనేదే
# ప్రభుత్వ లక్ష్యం

ఖమ్మం జూన్,10(విజయం న్యూస్):

కోటి రూపాయలతో నిర్మించిన భవనాలను రాష్ట్ర హెూంశాఖ మంత్రి మైమూద్ అలీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవం సందర్భంగా శనివారం రఘునాథపాలెం మండలంలో రూ. 50 లక్షలతో నిర్మించిన తహశీల్దారు కార్యాలయం, 50 లక్షలతో నిర్మించిన పోలీసు స్టేషన్ భవనాలను మంత్రులు ప్రారంభించి పరిపాలన కార్యక్రమాలను కొనసాగింప చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యాక్రమ ంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి వర్యులు మైమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తాను ఖమ్మం జిల్లాకు రావడం జరిగిందని అప్పటి పరిస్థితులు నేడు జిల్లా రూపురేఖలు మారపోయాయన్నారు. అభివృద్ధి అంటే ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మంత్రి కొనయాడారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర

➤ వివరాలు 02లో..

- తహశీల్దార్, పోలీస్ స్టేషన్ లను ప్రారంభించిన మంత్రులు పువ్వాడ, మహ్మద్ అలీ
- రూ.50 లక్షలతో పోలీస్ స్టేషన్.. రూ.50 లక్షలతో తహశీల్దార్ కార్యాలయం..

# పైసా వసూల్

- ఇల్లెందు ఇరిగేషన్‌లో ఆ పర్వం కొనసాగుతున్నట్లు ప్రచారం
- కాంట్రాక్టర్లు పట్టిపీడిస్తున్న అధికారులు, సిబ్బంది
- ఎంబి చేయాలంటే పర్సంటేజ్ ఇవ్వాల్సిందేనంటా..?
- గతంలో ఇదే డిపార్ట్మెంట్లో ఏసీబీ కి దొరికిన ఇంజనీర్
- అయినా కొనసాగుతున్న పర్సంటేజీల పర్వం
- ఉన్నత స్థాయి అధికారులు చెక్ పెట్టేనా..?



(తమ్మిశెట్టి-ఇల్లెందు-విజయం న్యూస్)

అగ్రిమెంట్ కి ఇవ్వాలి, ఎం బి, ఇవ్వాలి. కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారులకు పర్సంటేజ్ ఇవ్వాల్సిందే. లేదంటే బిల్లు రావడం అంత ఈజీ కాదు. అంతేకాకుండా ఒక వర్క్ కు మూడు సార్లు బిల్లు వస్తే మూడుసార్లు పర్సంటేజ్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాల పట్ల కాంట్రాక్టర్లు చితికి పోతున్నారు. మా గూడు పట్టించుకునేది ఎవరని ఆవేదన చెందుతున్నారు. ఇది ఇల్లందు ఇరిగేషన్ వింత పరిస్థితి. మీగతా 2లో..

## కార్యకర్తల దమ్మేందో చూపే
# టైమొచ్చింది

- తెలంగాణ దృష్టి అంతా ఖమ్మం సభపైనే
- సభ సక్సెస్ తో రాజకీయ సమీకరణలు మారే అవకాశం
- సభ ఫెయిల్ కావాలని కొందరు కోరుకుంటున్నారు
- కేసీఆర్ గుండెల్లో డప్పులు మోగేలా సభను సక్సెస్ చేయండి
- ఖమ్మంలో బీజేపీ లేదనే వాళ్లకు కనువిప్పు కలిగించండి
- ఖమ్మం జిల్లా కాషాయ ఖిల్లా అని నిరూపించండి
- అభినవ పటేల్ ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి
- బీజేపీ కార్యకర్తలకు బండి సంజయ్ కుమార్ పిలుపు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

'ఖమ్మంలో బీజేపీ ఎక్కడుంది? అక్కడ లక్ష మందితో బహిరంగ సభను నిర్వహించే సత్తా ఖమ్మం బీజేపీ నాయకులకు ఉందా? ఖమ్మం బీజేపీ నాయకులకు సభ నిర్వహించడమే చేతకాదు" అనే దుష్ప్రచారం జరుగుతోంది. మీ తరపున నేను సవాల్ ను స్వీకరించిన. ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించే టైమొచ్చింది.

➤ వివరాలు 02లో..

# రాష్ట్రంలో సుపరిపాలన అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం: హోంమంత్రి

**మొదటి పేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి, పారిశ్రామిక, ఐటి రంగాలలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు హైద్రాబాదు నగరంలో ఫార్మ, ఐటి, పారిశ్రామిక రంగాలను నెలకొల్పే విధంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను నెలకొల్పేందుకు ఔత్సాహికు ల్కైన పారిశ్రామిక వెత్తలను ప్రోత్సహిస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణలో కరెంటు కష్టాలు ఉంటాయన్న వారి నోరు మూయించి తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకే దక్కుతుందని, మన ముఖ్యమంత్రి వర్యులు మంచి విజన్ కలిగిన వారని మంత్రి అన్నారు. రాష్ట్రంలో సాగు, త్రాగు నీరుకు కొదవ లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తూ రెండు పంటలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు రైతు భీమా పాలసీని కూడా ప్రభుత్వమే చెల్లించడం జరుగుతుందన్నారు. ధరణి పోర్టల్ ద్వారా నూతన రెవెన్యూ చట్టం అమలుతో పాటు వ్యవసాయ భూ క్రయ-విక్రయాలు పూర్తి పారదర్శకంగా జరిగిందేకు ధరణి పోర్టల్ సేవలను



అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పోలీసు వ్యవస్థను బలోపేతం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి క్రైంరేటును తగ్గించగలిగా మన్నారు. మహిళల రక్షణకు షీటీమ్, భరోసా సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్, దళితబంధు, ఆసరా పింఛన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. వికలాంగులకు అందించే పింఛనున్ 3016 నుండి 4016కు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ గడిచిన 9 సంవత్సరాలలో జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, రాష్ట్ర ఐ.టి, పురపాలక శాఖ మంత్రి వర్యులు సహకారంతో జిల్లాకు అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నగరంలో ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం, నూతన బస్టాండ్, ఐటి హబ్, మంచి రోడ్లు, సెంట్రల్ ల్కెటింగ్, లకారం ట్యాంక్‌బండ్, సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలను ప్రారంభించుకొని జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో కొత్తగా నిర్మించుకున్న తహశీల్దారు, పోలీసు భవనాలను ప్రారంభించుకొని పరిపాలన సౌలభ్యంను ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించాలనే లక్ష్యంతోనే నూతన మండలాలు, నూతన గ్రామాలు ఏర్పాటు చేసుకుని తమ గ్రామాలను తామే పాలించుకునే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జిల్లా మంత్రి వర్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యుల ప్రత్యేక చొరవతో రఘునాథపాలెం మండలం తహశీల్దారు కార్యాలయం, పోలీసు స్టేషన్



భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేయించి మండల పరిధిలోని ప్రజలకు పరిపాలన సౌలభ్యం చేరువ చేసారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళణ చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా ధరణి పోర్టల్ సేవల ద్వారా భూ క్రయ విక్రయాలను సులభతరం చేసి రిజిస్ట్రేషన్ కమ్ మ్యూటివేషన్‌ను వెను వెంటనే పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లాలో విధి నిర్వహణలో భాగంగా వివిధ దుర్ఘనల్లో అసువులు బాసిన 20 మంది పోలీసు అమరుల కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులకు ఇంటి పట్టాలను మంత్రిలు పంపిణీ చేశారు. రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్, రాష్ట్ర విత్తనాభి వృధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఇల్లందు శాసనసభ్యులు హరిప్రియానాయక్ నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చ్కెర్మన్ బచ్చు విజయ్‌కుమార్, పోలీసు కమీషనర్ విష్ణు.యస్ . వారియర్ అదనపు డి.సి.పి సుభాష్ చంద్రబోస్ తహశీల్దారు నరసింహరావు, జడ్పీటి.సి మాలోతు ప్రియాంక, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్యకర్తల దమ్మేందో చూపే టైమొచ్చింది

**మొదటి పేజీ తరువాయి..**



దుష్ప్రచారం చేస్తున్న నేతలకు కనువిప్పు కలిగేలా కనీవినీ ఎరగని రీతిలో బహిరంగ సభను సక్సెస్ చేద్దాం. అందుకోసం మీరంతా కసితో పనిచేయండి”అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ రోజు ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలింగ్ బూత్ కమిటీల సభ్యులు, ఆపై స్థాయి నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్న ఈ కాన్ఫరెన్స్ లో బండి సంజయ్ మాట్లాడుతూ ఈనెల 15న ఖమ్మంలో లక్ష మందితో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.....

ఈనెల 15న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారు. ఇది ఖమ్మం జిల్లా కార్యకర్తలకు మంచి అవకాశం. సభకు 5 రోజులే సమయముంది. ప్రతి ఒక్కరూ సీరియస్ గా కష్టపడి కసితో పనిచేయాలి. ఖమ్మం జిల్లాలో అసలు బీజేపీయే లేదని పెద్ద ఎత్తున దుష్ప్రచారం జరుగుతోంది. ఆ జిల్లా నేతలకు బహిరంగ సభ నిర్వహించడం చేతకాదని చాలా మంది సవాల్ విసురుతున్నారు. మీ తరపున నేను సవాల్ ను స్వీకరించిన. ఇది మనందరికీ ప్రతిష్టాత్మకమైన అంశం. హేళన చేస్తున్న వాళ్లకు గుణపాఠం చెప్పేలా, కనువిప్పు కలిగేలా బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలి. అందులో భాగంగా పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి సభను సక్సెస్ చేయాలి. బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్న నేతలందరికీ కనువిప్పు కావాలి. సభ సక్సెస్ తో ఖమ్మం జిల్లా కాషాయ అడ్డా అని నిరూపించాలి. ఖమ్మంలో కాషాయ కార్యకర్తలంతా గల్లా ఎగరేసేలా సభను సక్సెస్ చేయాలి. అభినవ సర్దార్ వల్లభాయి పటేల్ అమిత్ షా ఖమ్మం కార్యకర్తలకు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి. తెలంగాణలోని రాజకీయ విశ్లేషకులు, మీడియా అంతా ఖమ్మంలో నిర్వహించబోయే బీజేపీ బహిరంగ సభపై ద్రుష్టిని కేంద్రీకరించారు. ఖమ్మంలో సభ సక్సెస్ కాదు.. ఎట్లా సభ నిర్వహిస్తారో చూద్దామని కొంతమంది అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం బీజేపీ కార్యకర్తలంతా మరింత కసితో పనిచేయాలి. కేసీఆర్ కు, కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేలా సభను సక్సెస్ చేయాలి. తెలంగాణలో చరిత్ర స్రుష్టించాలి. ఈ బహిరంగ సభ సక్సెస్ తో కేసీఆర్ గుండెల్లో దప్పులు మోగాలి. ఖమ్మం కార్యకర్తలంతా బరిగీసి కొట్లాడతారనే సంకేతాలు ఇచ్చే విధంగా బహిరంగ సభను విజయవంతం చేయాలి. ఖమ్మంలో బీజేపీ సభ సక్సెస్ అవుతుందా? లేదా? అనే ఉత్కంఠతో చాలామంది ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే తెలంగాణలో బీజేపీ నిర్వహించిన సభలన్నీ సక్సెస్ అయ్యాయి. ఇప్పుడు అందరి ద్రుష్టి ఖమ్మంపై నెలకొంది. కాబట్టి ప్రతి ఒక్కరూ కష్టపడి, కసితో పనిచేసి సభను సక్సెస్ చేయండి. అందులో భాగంగా మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలి. ఇంటింటికీ తిరిగి బొట్టు పెట్టి సభకు రావాలని ఆహ్వానించండి. ప్రజా, కుల సంఘాలను, వ్యాపారులను సభకు ఆహ్వానించండి. “నేను ఖమ్మం సభకు పోతున్నా... మీరూ వస్తున్నారా?” అంటూ విస్తృత ప్రచారం నిర్వహించండి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖమ్మం రావడం జిల్లా నాయకులు, కార్యకర్తలకు అందివచ్చిన మంచి అవకాశం. దీనిని సద్వినియోగం చేసుకోండి. ఖమ్మంలో బహిరంగ సభను సక్సెస్ చేస్తే తెలంగాణలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారే అవకాశం ఉంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. నిన్న నేను ఖమ్మం వచ్చిన. సభ ఏర్పాట్లపై నిర్వహించిన ప్రిపరేటరీ మీటింగ్ లో కార్యకర్తల జోష్ చూసిన. సభ సక్సెస్ అవుతుందనే నమ్మకం, భరోసా కలిగింది. అదే ఉత్సాహంతో సమిష్టిగా పనిచేసి సభను సక్సెస్ చేయాలని కోరుతున్నా...

# పైసా వసూల్

**మొదటి పేజీ తరువాయి..**

చిన్న,చితక పనులు చేసే కాంట్రాక్టర్లు చితికి పోతున్నారు. ఐదు పది లక్షలు లోపు వర్కులు చేసుకునే ఒకరిద్దరు బతికి బట్ట కట్టే పరిస్థితి లేదు .5 లక్షల పనులకు రెండుసార్లు బిల్లు వస్తే అగ్రిమెంట్ తో సహా మూడుసార్లు పర్సంటేజ్ ఇవ్వాల్సి వస్తుంది . లేదంటే బిల్లులు వాయిదా పడాల్సిందే. ఇది ఇల్లెందు ఇరిగేషన్ పరిధిలోని అధికారుల పరిస్థితి. ఆన్లైన్ టెండర్ లను దక్కించుకోవాలంటే ఎంతో కొంత లెస్ కి వేయాల్సి ఉంటుంది .లెస్ వేసిందే కాకుండా అగ్రిమెంట్ సందర్భంగా ఆఫీస్ సిబ్బందికి ఎంతో కొంత పర్సంటేజ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఎం బి చేసేటప్పుడు ఒక్కరూ ,ఇద్దరూ అధికారులకు సమర్పించుకోవాల్సిందే. బిల్లు వచ్చేటప్పుడు పై అధికారి స్థాయిలో పర్సంటేజ్ చెల్లించాల్సి ఉంటుంది. లేదంటే బిల్లులు వాయిదా పడాల్సి ఉంటుంది. ఇట్ల పిడి పిప్పి చేస్తుంటే గతంలో ఓ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చి రెడ్ హ్యాండెడ్ గా పట్టించాడు. అప్పటికప్పుడు ఆ అధికారి సస్పెండ్ అయ్యాడు. అయినప్పటికీ అధికారులలో ఎటువంటి మార్పు రాలేదు యధావిధిగా పర్సంటేజ్ ల పర్వం కొనసాగుతుంది. ఉన్నత స్థాయి అధికారులు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది .లేదంటే సన్న, చిన్న కారు కాంట్రాక్టర్లు జేబులు గుల్ల చేసుకోవాల్సిన అవసరం వస్తుంది. ఆన్లైన్ టెండర్ అంటే వేయడానికి కాంట్రాక్టు జంకుతున్నారు .వచ్చేదే కొంత, అందులో అధికారులకు ఇంత, మనకు మిగిలేది ఎంత అంటూ ఆలోచిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# భట్టి ప్రతి అడుగు ప్రజా సమస్యపైనే



**మొదటి పేజీ తరువాయి..**

జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున భట్టి విక్రమార్కకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. ఈ నెల 25 న ఖమ్మంలోని భారీ బహిరంగ సభతో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగుస్తుందని ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నాయకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు అతిరథ మహారథుల ఈ సభలో పాల్గొనున్నారని తెలిపారు. రాష్ట్ర ఆదివాసీ సంఘం అధ్యక్షులు బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ..మల్లు భట్టి విక్రమార్క కు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీ లను ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పడానికే తప్ప పంచాయతీ ల అభివృద్ధికి నయా పైసా ఖర్చు చేయలేదని ఆరోపించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పంచాయతీలను ఆదివాసి తండాలను సుందరంగా తీర్చిదిద్దుకుంటామని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... భట్టి విక్రమార్క కు అభినందనలు తెలియజేశారు. బూత్ స్థాయిలో ఉమ్మడి జిల్లా 7 నియోజక వర్గాల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా లీడర్ షిప్ డెవలప్మెంట్ మిషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. ఎల్డీఎంలో భాగంగా ఎల్డీఎం రాష్ట్ర ఆదివాసీ అధ్యక్షులు బెల్లయ్య నాయక్ కమిటీ లు వేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ స్ఫూర్తితో భట్టి విక్రమార్క పాదయాత్ర తో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్నారని ఆయన పాదయాత్ర 1000 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు బెల్లయ్యా నాయక్ పాల్గొని లీడర్ షిప్ డెవలప్మెంట్ మిషన్ పై నాయకులకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయిలో తండాలో కమిటీలను ముమ్మరం చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అన్ని విధాల కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు, అదేవిధంగా ఆదివాసీ సంఘం లో పని చేయుటకు ఆసక్తి ఉన్న ఆదివాసి నాయకులు వారి బయోడేటా లను జిల్లా ఆదివాసీ అధ్యక్షులు మాలోత్ రాందాస్ నాయక్ కు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు,వద్దే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బానోత్ రాజు నాయక్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు వేగినాటి ఉదయ్, మాజీ కార్పొరేటర్,ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,వైరా ఎల్ డీఎం కో ఆర్డినేటర్ మద్దినేని రమేష్, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, నల్లమల సత్యంబాబు, పొదిల హరినాధ్,పాలేటి నరసింహారావు, మల్లెల అజయ్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, వైరా మండల పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఎదునూరి సీతారాములు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పమ్మి అశోక్,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్ భోజడ్ల సత్యనారాయణ,నగర ఓబీసీ ,సేవాదళ్,మైనారిటి, ఎస్టీ సెల్స్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఎస్టీకే అబ్బాస్ భాయ్,శంకర్ నాయక్, ఎస్ డీ గౌస్,తవిడబోయిన రవి, రామూర్తి నాయక్,కాళంగి కనకరాజు, వినోద్, బిక్షపతి రాథోడ్, రాంబాబు,మంగీలాల్ నాయక్, బండి నాగేశ్వరావు,రియాజ్, ముజాహిద్దీన్,వాసిమ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటేలా సాహిత్య దినోత్సవం

**కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కీర్తి ప్రతిష్టలు**
**తెలంగాణా యాసకు డిమాండ్**
**స్వరాష్ట్రంలో సాహితీ వికాసం**
**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం, జూన్ 10(విజయం న్యూస్):**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన అంబరాన్ని అంటేలా నిర్వహించనున్న తెలంగాణా సాహిత్య దినోత్సవం కార్యక్రమాల్లో కవులు, సాహితీ వేత్తలు, కళాకారులు,సాహిత్య అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ అస్తిత్వం – తెలంగాణా సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా కవి సమ్మేళనాలు, కవితా పోటీలు, ఇతర సాహిత్య కార్య క్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు సాహిత్య కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియలపై లోతైన సమలోచనలు ఉంటా



యన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రంలో సాహితీ వికాసం బాగా జరిగిందన్నారు. విస్తృత రచనలు, వివిధ అంశాలపై లోతైన అధ్యయనాలు, పరిశోధనలు జరుగుతు న్నాయన్నారు.తెలుగు సాహిత్యం ముఖ్యంగా తెలంగాణా యాస, భాష, సంస్కృతి లో పెను మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణా కీర్తి ప్రతిష్టలు ప్రపంచం నలు దిశలా విస్తరించాయన్నారు.కేసీఆర్ వల్ల తెలంగాణ యాస, సాంస్కృతికి దేశ, విదేశాల్లో గొప్ప పేరు సంతరించు కుందన్నారు. కేసీఆర్ వల్ల నేడు అంతా నా తెలంగాణా అని సగర్వంగా చెప్పుకుంటు న్నామని అన్నారు.9 ఏళ్లలో సాహిత్య పరంగా తెలంగాణా ఎంతో అభివృద్ధిని సాధించిం దని పేర్కొన్నారు. సినిమాల్లో తెలంగాణా నేపథ్యం, యాస, భాష పెట్టకపోతే ఆడే పరిస్థితి లేదన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరుగున పడిన ప్రాచీన కళలను, కళా కారులను, కళా సంపదను కాపాడడం జరుగుతుందని నామ నాగేశ్వరరావు తెలిపారు.



# ఎమ్మెల్సీ రమణ మేనల్లుడి వివాహానికి హాజరైన ఎంపీ నామ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జేడీ కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా ఈ రోజు జరిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ మేనల్లుడు, పోరండ్ల శారద-పోరండ్ల ప్రభాకర్ (లేటు) కుమారుడి వివాహానికి రాష్ట్ర మంత్రి కేటీఆర్ తో కలసి హాజరై, నూతన వధూవరులు రాజీవ్ కుమార్-శ్రావ్యలను రల్ అక్షింతలు వేసి, శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. రమణతో నామ నాగేశ్వరరావుకు ఎప్పటి నుంచో ఎంతో అనుబంధం ఉంది. వారి కుటుంబంతో ఉన్న సత్ సంబంధం దృష్ట్యా ఎంపీ నామ కేటీఆర్‌తో కలసి రాజీవ్ కుమార్ – శ్రావ్య వివాహానికి హాజరై, నూతన వధూవరులను దీవించారు. ఈ సందర్భంగా నామ ఇరు కుటుంబ సభ్యులతో మమేకమై, వారి సంతోషంలో పాలు పంచుకున్నారు. నామకు, కేటీఆర్ కు ఎమ్మెల్సీ రమణ కుటంబ సభ్యులు ఆత్మీయ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు



# చిరకాల స్వప్నం నెరవేర్చిన మంత్రి పువ్వాడ

**పోలీస్ అమరుల కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు మైమూద్ అలీ, పువ్వాడ**
**కేసీఅర్, పువ్వాడ చిత్ర పటానికి క్షీరభి షేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన అమరుల కుటుంబ సభ్యులు**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్**

ఖమ్మం జిల్లాలో విధి నిర్వహణలో భాగంగా వివిధ ఎన్కౌంటర్లు, బాంబ్ బ్లాస్టింగ్ దుర్ఘటనలో అసువులు బాసిన 20 మంది పోలీస్ కుటుంబాలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక కృషి మేరకు మంజూరైన ఇళ్ళ పట్టాలను ఆయా 20 మంది కుటుంబ సభ్యులకు రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదగా పట్టాలను పంపిణీ చేశారు. గత 19ఏళ్ళుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న పోలీస్ అమరుల కుటుంబాల గోస ను అనేక మార్లు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయా కుటుంబాలకు పట్టాల ద్వారా శాశ్వత పరిష్కారం చూపించారు. తమ చిరకాల స్వప్నం నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఅర్ గారు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్రపటానికి అమరుల కుటుంబ సభ్యులు క్షీరాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. పంపిణీ చేసిన వారిలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, అదనపు డీసీపీ సుభాష్ చంద్ర బోస్ తదితరులు ఉన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లు అందించడం అభినందనీయం...ఎమ్మెల్యే రాములు నాయక్

**ఏన్కూరు జూన్ 10(విజయం న్యూస్)**

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏన్కూరు లో శనివారం 60 మంది మహిళలకు శనివారం కుట్టుమిషనులు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు.. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషనులు అందించి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ఫౌండేషన్ చేస్తున్న కృషి అభిందనీయం అన్నారు. మహిళలకు కుట్టు మిషనులు, వికలాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, విద్యార్థులకు లాప్టాప్‌లు, వికలాంగులకు కృత్రిమ పాదాలను, ఆకలితో ఉన్న వారికి ఆహార పదార్థాలను, వీధులులో




వ్యాపారం చేసుకునే వారికి తోపుడు బండ్లు అందిస్తూ సామాజిక హిత కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. చేతన ఫౌండేషన్ అందిస్తున్న కుట్టు మిషనులు ను ఉపయోగించుకొని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వెనిగల్ల రవికుమార్ -రేణుక దంపతులు ప్రారంభించిన చేతన ఫౌండేషన్‌కు ప్రవాస భారతీయులు అందిస్తున్న సహాయ సహకారాలును మరియు ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలుకు ఫౌండేషన్ అందించుస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్, శాసన మండలి సభ్యులు తాత మధుసూధన్, ఎంపీపి ఆరెం వరలక్ష్మి, సర్పంచ్ చిర్రా రుక్మిణీ, జెడ్పీటీసీ బాధావత్ బుజ్జి, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, ఫౌండేషన్ అధ్యక్షుడు వెనిగళ్ళ అనిల్ కుమార్, సభ్యులు దోడ్డా సీతరామయ్య, ముత్తినేని సురేష్, మాదినేని నరసింహ రావు, చంద్రకాని నవీన్, రషీద్ , మాధినేని అశోక్ పాల్గొన్నారు.



## శ్రీ ముత్యాలమ్మ విగ్రహ ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ జూన్10 (విజయం న్యూస్):**

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని, అమ్మ వారి పూజ కార్యక్రమం అన్నదానం కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమంను ప్రారంభించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి,రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, బాలపేట సర్పంచ్ కోసూరి వెంకట నరసింహరావు,నామ సేవా సమితి జిల్లా యూత్ నాయకులు రేగళ్ల క్రిష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధువు వరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ జూన్10 (విజయం న్యూస్):**

తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన తెల్లపుట్ట రమేష్ -శ్రీదేవి దంపతుల ఏకైక కుమార్తె కల్పన మహేష్ నూతన వధువు వరులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు పాలేపు రామారావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాటంనేని. వెంకటేశ్వర రావు, నూతనకల్ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్ రావు, వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నాయుడు. శ్రీనివాసరావు, నూతనకల్ గ్రామ యూత్ సండ్ర సైనికుడు పమ్మి. క్రిష్ణరావు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహాల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మట్టా దయానంద్

**తల్లాడ జూన్10 (విజయం న్యూస్):**

తల్లాడ మండలం బాలంపేట గ్రామంలో శనివారం నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ, శ్రీ పోతురాజు,శ్రీ నాగేంద్ర స్వాముల వార్ల విగ్రమూర్తుల యంత్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే సండ్రకు పాలాభిషేకం చేసిన వికలాంగులు

**తల్లాడ జూన్10 (విజయం న్యూస్):**

తల్లాడలో వాలీబాల్ కోర్టు పక్కన అంబేద్కర్ భవనం నూతనంగా కట్టే కమ్యూనిటీ హాల్ స్థలంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు మోదుగు క్రిష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్ వికలాంగులకు పింఛన్ 1000 రూపాయలు పెంచుతు 3016/- ఉన్న పింఛన్ 4016/- కు పెంచడం తో తల్లాడ మండలంలో వికలాంగులు హార్షం వ్యక్తం చేస్తూ, సీఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే సండ్ర చిత్ర పటలకు పూలభిషేకం, పాలాభిషేకం చేశారు.వికలాంగులు అంతా సీఎం కెసిఆర్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. యస్



పట్టణ అధ్యక్షులు జి.వి.ఆర్, మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము,వికలాంగుల మండల అధ్యక్షులు మోదుగు క్రిష్ణ,బి. ఆర్. యస్ మండల నాయకులు, మోదుగు ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా ధరణి

**ఏన్కూరు జూన్ 10 (విజయం న్యూస్)**

ధరణి వల్ల రైతుల ఇబ్బందులు తొలగిపోయాయని డిప్యూటీ తాసిల్దార్ రవీందర్ అన్నారు. శనివారం రైతు వేదికలో సుపరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రయవిక్రయాలు నమోదు చేసుకున్న రోజే జరుగుతాయని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. రైతులు ఈ ఏడాది వరి పంటను ముందస్తుగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ధర్మారావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ భూక్య చందులాల్ నాయక్, భగవాన్ నాయక్ తండ సర్పంచ్ గుగులోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరయ్యను పరామర్శించిన మట్టా దయానంద్



**తల్లాడ జూన్10 (విజయం న్యూస్):**

తల్లాడ మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన తాళ్లూరి అమరయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ఆయనను శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అధైర్య పడద్దని అండగా ఉంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ రావు, చింతల నరేష్ ఉన్నారు.

# శ్రమ దోపిడీకి, వివక్షతకు, గురవుతున్న మహిళలు విముక్తికై పోరాడాలి

**ఐద్వా రాష్ట్ర నాయకురాలు బి సరళ పిలుపు**



**ఖమ్మం,జూన్, 10(విజయంన్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర స్థాయి జోనల్ క్లాసులు గత మూడు రోజులుగా ఖమ్మం సుందరయ్య భవన్లో జరిగాయి. మూడవరోజు శనివారం నూతన ఆర్థిక విధానాలు మహిళలపై ప్రభావాలు అనే అంశంపై బుగ్గవీటి సరళ మాట్లాడుతూ 1991లో భారతదేశంలో నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు పీవీ నరసింహారావు హయాంలో అమలులోకి వచ్చాయని ,వాటి మూలంగా పాశ్చాత్య సంస్కృతిని భారతదేశంలోకి ఆహ్వానించి మహిళలను వ్యాపార వస్తువుగా మార్చారని ఆమె విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ఆర్థిక విధానాలను శరవేగంగా అమలు చేస్తూ గతంలో మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను ,చట్టాలను, కూడా కాల రాస్తున్నారని ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటుంటే, 12 గంటల పని విధానం అమలు చేయాలని మోడీ భారత పార్లమెంటు సాక్షిగా నిర్ణయించారని ఆమె విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్ .డీజిల్, గ్యాస్, ధరలు విపరీతంగా పెంచి, జీఎస్టీ తెచ్చి పేదల మీద పరోక్ష పన్నులు పెంచి, పరోక్ష పన్నుల ద్వారా ఎక్కువ ఆదాయాన్ని రాబట్టి ప్రత్యక్ష పన్నులు కడుతున్న కొద్దిమంది పెటుబడిదారులకు కోట్లాది రూపాయలు సబ్సిడీలు ఇచ్చి వాళ్ళని కుబేరులుగా తయారు చేశాడని ఆమె విమర్శించారు. నేడు వ్యవసాయంలో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కల్పించడంలో ,వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. లాభాల్లో ఉన్న పరిశ్రమలన్నింటినీ పారిశ్రామిక వేత్తలకు మోడీ అమ్మేశారని ఉపాధి పొందుతున్న మహిళలు, ఉద్యోగాలు లేకుండా వీధిన పడుతున్నారని ఆమె అన్నారు .ధరల పెరుగుదల వల్ల మొట్టమొదట బలి అయ్యేది సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలే అని ఆమె అన్నారు .ధరల పెరుగుదల వల్ల కుటుంబాలు గడవక పోషక పదార్థాలు అందక 40 శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు .మహిళా రక్షణ కోసం చట్టాలు చేయటంలో అమలు చేయడంలో ప్రభుత్వాలకూ చిత్తశుద్ధి లేదన్నారు. ఇంటా, బయట, శ్రమ చేస్తూ పారిశ్రామిక వ్యవసాయక ఉత్పత్తులకు సహకరిస్తున్న మహిళలకు రక్షణ లేదు అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధమైన సహాయాలు అందించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేకమంది మహిళలు గ్రామాల్లో ఉపాధి పని చేసి ఉపాధి పొందుతుంటే దానికి 2.64 వేల కోట్లు కేటాయించాల్సింది పోయి, గత సంవత్సరం 73 వేల కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం 40 లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం 63 వేల కోట్లు కేటాయించి ఉపాధిలో 60 శాతం గా పనిచేస్తున్న మహిళలకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు .పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఓట్ల కోసం మహిళలను ఉపయోగించుకుంటున్నారని చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో బిజెపికి పూర్తి బలం ఉన్న చిత్తశుద్ధి లేదన్నారు.మహిళా సాధికారిక కోసం, దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని మహిళలకు ఆమె పిలుపునిచ్చారు .శ్రమ దోపిడీకి గురవుతున్న ఉపాధి మహిళలు అసంఘటిత కార్మిక మహిళలు ఏకం కావాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్ర ,రాష్ట్ర, పాలకులు ఆదాయం కోసం మద్యం తెచ్చిఆదాయ వనరుగా మార్చి పేద మహిళల పొట్ట కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలు పరిష్కారం కావాలంటే సమాజం మారాలని దోపిడీ పోవాలని సమాజ మార్పు కోసం దోపిడీకి వ్యతిరేకంగా జరిగే అన్ని పోరాటాల్లో మహిళల్ని సమీకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నో ఆశలతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిందని కానీ మహిళలకుఒరిగిందేమీ లేదని గతంలో ఉన్న డ్వాక్రాలో సబ్సిడీలను, కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎత్తేసిందని ఆమె అన్నారు .రాష్ట్రంలో ఇల్లు ఇళ్ల స్థలాలు లేక కిరాయిలు కట్టలేక అనేక మంది మహిళలు ఇబ్బందులు పడుతున్నారని పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేరళ తరహాలో ఉపాధికి 5000 కోట్లు కేటాయించి మునిసిపల్, కార్పొరేషన్ పట్టణాల్లో ఉపాధి పనిని చేయించాలని ఆమె డిమాండ్ చేశారు. కేరళ తరహాలోనే రేషన్ షాపుల ద్వారా 14రకాల నిత్యావసర వస్తువులను తెల్ల రేషన్ కార్డుదారులకు అందించాలని ఆమె డిమాండ్ చేశారు.మహిళలకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ,ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. భృణ హత్యలు నిషేధించాలని, అత్యాచారాలు చేసిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని, పబ్బుల అనుమతులను రద్దు చేయాలని, మద్యాన్ని, నిషేధించాలని,మహిళా చట్టాలను రక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈరోజు క్లాస్ కు ఐద్వాజిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు ప్రభావతి ,బట్టుపల్లి అనురాధ, రత్నమాల, ప్రమీల ,జయశ్రీ ,ఖమ్మం జిల్లా అధ్యక్షులు బండి పద్మ, ఉపాధ్యక్షులు మెరుగు రమణ, పి ప్రభావతి, పి నాగ సులోచన పాల్గొన్నారు జిల్లా కార్యదర్శి భారతి ఐద్వా తక్షణ కర్తవ్యాలను వివరించారు.

# భూ క్రయవిక్రయాలు పారదర్శకంగా జరిగేందుకే ధరణీ పోర్టల్

**ధరణి పోర్టల్ ఆవిష్కరణ, నూతన రెవెన్యూ చట్టం అమలు తో భూ సమస్యలకు పరిష్కారం**

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**




ధరణి పోర్టల్ ఆవిష్కరణ, నూతన రెవెన్యూ చట్టం అమలుతో పాటు వ్యవసాయ భూ క్రయ విక్రయాలు పూర్తి పారదృకంగా జరిగేందుకు ప్రభుత్వం ధరణీ పోర్టల్ సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవంను పురస్కరించుకొని శనివారం శుభమస్తు కళ్యాణమండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం, జమలాపురం గ్రామలకు చెందిన రైతులకు భూమి హక్కు పట్టాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల భూ సమస్యలకు శాస్వత పరిష్కార మార్గం దిశగా చేసిన ఆలోచన ఫలితమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ చక్కని పరిష్కా మార్గం అని, ధరణి పోర్టల్లో తీసుకువచ్చిన మార్పులతో భూ సమస్యలకు మార్గం సుగుమమయ్యిందన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరిగి ఇబ్బందులకు గురయ్యే వారని, ఇప్పుడు ఒక్క స్లాట్ బుక్ చేసుకొని క్రయ, విక్రయదారులు తహశీల్దారు కార్యాలయానికి వస్థే ఎటువంటి మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా సబ్ రిజిస్ట్రార్ అయినటువంటి తహశీల్దార్లు రిజిస్ట్రేషన్ ప్రకియను ముగించి డాక్యుమెంట్ చేతికందించడం జరగుతుందని, ఆదే రోజు మ్యుటేషన్ కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సర్వేనెం.283, 284, 285, 286, 290, 291, 202లలో గ్రామ సముహి భూములు సాగు చేసుకుంటున్న వారికి ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కర మార్గం చూపి ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ సుపరిపాలన ముఖ్యఉద్దేశ్యం పరిపాలన సౌలభ్యంను ప్రజలకు అందుబాటులోకి తేవడమే నని, ఆ దిశగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ధరణి పోర్టల్ ద్వారానే ఎన్నో ఎండ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు నేడు పరిష్కారం మార్గం చూపి రైతులకు పట్టాలు అందించడం జరిగిందన్నారు. ఇది కేవలం ధరణి పోర్టల్ ద్వారానే సాధ్యమైందని ఆయన అన్నారు. సాగు చేసుకుంటూ ప్రభుత్వం అందించే లబ్ధిని పొందలేక పోయోవారని, మీ సమస్యల శాశ్వత పరిష్కారానికి మార్గం సుగుమం చేసి నేడు మీకు హక్కు పత్రాలు అందించి అన్ని ప్రయోజనాలు సమకూరుతాయన్నారు. రైతుబంధు, రైతుభీమాతో పాటు బ్యాంకు రుణాలు కూడా మంజూరుకు మార్గం చూపడం జరిగిందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాద్, తహశీల్దారు తిరుమలాచారి, ఎం.పి.డి.ఓ శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అరుణ వర్ణమైన కొత్తగూడెం

**- నేడు సిపిఐ ప్రజాగర్జన - హాజరుకానున్న రాజా, నారాయణ పువ్వాడ తదితరులు**

(కొత్తగూడెం-విజయంన్యూస్)



కొత్తగూడెం పట్టణం అరుణ వర్ణాన్ని పొలముకుంది. ఎటు చూసినా ఎర్రజెండాల రెపరెపలే కనిపిస్తున్నాయి భారీ ఫ్లెక్సీలు తోరణాలు కటౌట్లతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ ఆదివారం ప్రజా గర్జన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించారు లక్ష మంది సమీకరణ లక్ష్యంగా సాగుతున్న సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నెలరోజులపాటు విస్తృత ప్రచారం నిర్వహించారు కొత్తగూడెం ప్రధాన కోణాలను జెండాలు తోరణాలతో తీర్చిదిద్దారు ప్రకాశం స్టేడియంలో భారీ వేదిక ఏర్పాటు చేశారు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి వచ్చే వాహనాల పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ప్రజా గర్జన సభకు ప్రత్యేక రైలు ద్వారా సిపిఐ కార్యకర్తలు తరలిరానున్నారు సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాల నుండి వేలాదిగా కార్మికులు తరలివచ్చేందుకు ప్రత్యక్ష ఏర్పాట్లు చేశారు. పోడు ప్రభావిత ప్రాంతాల నుండి పోడు రైతులు పెద్ద సంఖ్యలో బహిరంగ సభకు హాజరుకానున్నారు సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులతో ఇప్పటికే సిపిఐ నేతలు సభలు సమావేశాలు నిర్వహించి ప్రజా గర్జన సభ ఆవశ్యకతను వివరించారు బహిరంగ సభకు సంబంధించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ప్రధానంగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. ఇందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరిపి కొత్తగూడెం సభకు ప్రజలు భారీగా తరలివచ్చే విధంగా వాహనాలు ఏర్పాటు చేశారు ఒక కొత్తగూడెం నియోజకవర్గం నుండి 25వేల కు పైగా ప్రజలను కదిలించేందుకు వాహనాలను సిద్ధం చేశారు భద్రాచలం తినపాక ఇల్లందు అశ్వరావుపేట నియోజకవర్గాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరన్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి దాదాపు వెయ్యి వాహనాలను బహిరంగ సభ కోసం ఏర్పాటు చేయగా మరో వందకు పైగా ప్రైవేటు వాహనాల ద్వారా కార్యకర్తలు తరలివచ్చేందుకు ఏర్పాటు చేశారు పార్టీకి బలమైన పునాది ఉన్న నల్గొండ వరంగల్ జిల్లాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు జన సమీకరణలో భాగంగా గడిచిన నెల రోజులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమ్మేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన పర్యటన చేసి ప్రజా గర్జన సభ ఆవశ్యకతను వివరించి సభ జయప్రదానికి తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ ఎస్ కే సాబీర్ బాషా బి అయోధ్య రావులపల్లి రాంప్రసాద్ మహమ్మద్ మౌలానా దండి సురేష్ తో పాటు ఆయా జిల్లాల రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు.

**హాజరుకానున్న డి రాజా**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చాలా కాలం తర్వాత కొత్తగూడెం భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాటు చేస్తున్నారు ఈ సభకు జాతీయ కార్యదర్శి డి రాజా తో పాటు సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ హాజీజ్ పాషా చాడ వెంకటరెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనన్నేని సాంబశివరావు సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు హాజరుకానున్నారు.



## అభివృద్ధిలో దూసుకుపోతూ.. ఇతర నగరాలకు అదర్శంగా నిలుస్తూ

**ఖమ్మం నగరం అభివృద్ధిలో హైదరాబాద్ నగరం కంటే జెడ్ స్పీడ్‌లో వెళ్తోంది**

**నగరపాలక భవనం ప్రారంభోత్సవం అయి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కేక్ కటింగ్.. హాజరైన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం, జూన్ 10(విజయం న్యూస్):**

హైదరాబాద్ నగరం తర్వాత, ఖమ్మం నగరం అభివృద్ధిలో దూసుకుపోతూ, ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయ భవన ప్రారంభోత్సవం జరిగి సంవత్సరం అయిన సందర్భంగా కార్యాలయంలో కేక్ కోసి, సంబురాలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పారిశుద్ధ్య విషయంలో నగరం ఎంతో ప్రగతి సాధించిందన్నారు. సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్లినట్లు, మార్కెట్లు, డ్రైనేజీలలో కొత్త పుంతలు తొక్కినట్లు ఆయన తెలిపారు. గతంలో చెత్తకుప్పలు కనపడేవని, ఇప్పుడు ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని అన్నారు. మేయర్, కమీషనర్ లు సమన్వయంతో, ప్రతి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గకుండా, అభివృద్ధి లో రాజీలేకుండా ముందుకు సాగుతున్నారన్నారు. ట్యాక్సుల వసూలు, అభివృద్ధి పనులు, కార్పొరేషన్ కి ఏం కావాలో అవి మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారన్నారు. అద్దె ట్రాక్టర్ ల స్థానే క్రొత్త ట్రాక్టర్ ల కొనుగోలు చేసినట్లు, నగర పాలక కు క్రొత్త వాహనాలు సమకూర్చుకున్నట్లు ఆయన తెలిపారు. టీఎస్ బి-పాస్ ప్రవేశపెట్టి, సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్లారని మంత్రి అన్నారు. వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల అభివృద్ధి, వాటిని ప్రజల్లోకి విస్తృత ప్రచారం కావించారన్నారు. నగరం, అన్ని రంగాల్లో ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ పాతిమా జోహారా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 11ఏళ్ల బాలుడుకి పునర్ జన్మనీచ్చిన కిమ్స్ వైద్య బృందం

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఈ నెల జూన్ ఒకటో తేదీన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రం సమీపములో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది.. ఈ దుర్గటన లో ముగ్గురు అక్కడి కక్కడే మరణించారు...తీవ్ర గాయాల పాలు అయిన పదకుండు సంత్సరముల బాబు పి. దివిజీత్ ని అపస్మారక స్థితిలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కి తీసుకు రావడం జరిగింది..బాలుడిని వైద్య సేవలు అందించిన వైద్యులు పల్మనాలిజిస్ట్ డాక్టర్ కాట్రగడ్డ యమున....ఆర్థోపెడిక్ డాక్టర్ మేదర మెట్ల అనిల్ కుమార్ ఊపిరితిత్తులు మరియు బుజం ఎముకలు దెబ్బ తిన్నట్లు గుర్తించి వెంటి లెటర్ అమర్చి విరిగిన వాటికి విజయ వంతముగా శస్త్ర చికిత్స చేసి బాలుడు సంపూర్ణముగా కోలుకున్న తర్వాత ఈ రోజు డిశ్చార్జ్ చేశారు..ఈ సందర్భంగా వైద్యుల కి హాస్పిటల్ మేనేజ్ మెంట్ కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..ఈ సందర్భంగా ప్రాణ పాయం నుండి బాలుడిని కాపాడిన వైద్యులకు కిమ్స్ మేనేజ్ మెంట్ అభినందనలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట..

**రూ.40 లక్షలతో చేరువుకొమ్ము తండా, పువ్వాడ నగర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి**

**మూడు నెలల్లో పూర్తి చేసి సేవలు ప్రారంభించాలని ఆదేశం..**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గారు పెద్దపీట వేస్తున్నారని, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని సమానంగా అందిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని రూ. 20 లక్షలతో చేరువుకొమ్ము తండా, రూ. 20 లక్షలతో పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామ పంచాయతీ భావన నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవనాలు రానున్న మూడు నెలల్లో పూర్తి చేసి పరిపాలన ఇక్కడి నుండి ప్రారంభం కావాలని మంత్రి పువ్వాడ ఆదేశించారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలన్న మహాత్ముడి కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రాజీ లేకుండా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణాలో గతంలో 8,670 గ్రామ పంచాయతీలు ఉండేవి.. పరిపాలనా సౌలభ్యం కోసం సీఎం కేసీఆర్ వాటిని 12,751కి పెంచారని 2,800 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దినట్లు వివరించారు. దేశంలో ఉత్తమ పంచాయతీలుగా ఎన్నిక కాబడిన ఎక్కువ పంచాయతీలు మన రాష్ట్రం నుంచే ఎన్నికైనట్లు వివరించారు. సీఎం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయన్నారు. తండాలను, హ్యాభిటేషన్‌లుగా ఉన్న వాటిని గ్రామాలుగా చేసుకుని నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి మనమే చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో సమస్యలపై సర్పంచులు దృష్టి సారించి, గ్రామాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ



పెట్టిన పథకాలు దేశంలో ఎక్కడా లేవవన్నారు. గ్రామాల్లో సంక్షేమ పథకం లబ్దిపొందని గడపలేదన్నారు. ఈ కార్యక్రమాలు అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, సీఈవో అప్పారావు, పీఆర్ ఈఈ కేవీకే శ్రీనివాస్, మిషన్ భగరథ ఈఈ వాణిశ్రీ, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత, డీసీఈ విజయ కుమారి, ఎండీవో రామకృష్ణ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, సర్పంచ్ లు కాంపాటి లలిత, దేవేందర్, జడ్పిటిసి ప్రియాంక, ఎంపిపి గౌరీ, వైస్ ఎంపిపి గుత్తా రవి, నాయకులు కుర్రా భాస్కర్ రావు, కాంపాటి రవి తదితరులు ఉన్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు రంగం సిద్ధం

- **స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమైన యువత**
- **పినపాకసహా పలు నియోజకవర్గాల్లో సొంతంగా వాహనాలను ఏర్పాటు చేసుకుంటున్న కార్యకర్తలు**
- **అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇంఛార్జీల నియామకం**
- **జన సమీకరణపై దృష్టి సారించిన బీజేపీ**
- **నేతలను రంగంలోకి దించిన బండి సంజయ్**
- **పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జన సమీకరణపై చర్చించిన నేతలు**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఈ నెల 15న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఖమ్మం రానున్న నేపథ్యంలో పట్టణంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్నార్ మైదానంలో భారీ ఎత్తున నిర్వహించబోయే బహిరంగ సభకు జన సమీకరణపై బీజేపీ ద్రుష్టి సారించింది. కనీవినీ ఎరగని రీతిలో లక్ష మందికి తగ్గకుండా జనాన్ని సమీకరించి సభను సక్సెస్ చేయాలని నిర్ణయించింది. అందుకోసం ఉమ్మడి జిల్లాలోని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలను సభకు ఆహ్వానించేందుకు సిద్ధమైంది. అందుకోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇంఛార్జీలను నియమించారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఆయా ఇంఛార్జీలతో బండి సంజయ్ సమావేశమయ్యారు. ఈ సమావేశానికి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీమంత్రి డాక్టర్ విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గడీల



శ్రీకాంత్ రెడ్డి, ఎర్రం మహేశ్, పుల్లారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పలువురు నేతలు మాట్లాడుతూ అమిత్ షా సభకు విచ్చేసేందుకు యువత స్వచ్ఛందగా వాహనాలు ఏర్పాటు చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే పినపాకసహా జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో సొంతంగా వాహనాల్లో తరలివస్తామని ఫోన్లు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష మందికి తగ్గకుండా జనాన్ని సమీకరించాలని నిర్ణయించిన నేపథ్యలో ఉమ్మడి జిల్లాలోని 47 మండలాలు, 3 మున్సిపాలిటీలతోపాటు ఖమ్మం కార్పొరేషన్ వారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రేపటి నుండి నియోజకవర్గ ఇంఛార్జీలు బాధ్యత తీసుకున్న నియోజకవర్గాల్లోనే మకాం వేసి పోలింగ్ బూత్‌ల వారీగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. దీంతోపాటు వివిధ మోర్చాల నేతలు సైతం ఆయా సంఘాలు, కులాల నేతలతో ప్రత్యేకంగా సమావేశమై బహిరంగ సభకు ఆహ్వానించాలని కోరారు. మహిళా మోర్చా నేతలు ఖమ్మం జిల్లాలో మకాం వేసి ఇంటింటికీ వెళ్లి సభకు హాజరయ్యేలా ఆహ్వానించాలని సూచించారు. కనీవినీ ఎరగని రీతిలో సభను సక్సెస్ చేయడం ద్వారా ఖమ్మం జిల్లాలో బీజేపీ దమ్ము చూపుదామని చెప్పారు. బండి సంజయ్ ఆదేశాల నేపథ్యంలో సమావేశం ముగిసిన వెంటనే ఆయా నియోజకవర్గాల ఇంఛార్జీలు ఖమ్మం జిల్లాకు బయలుదేరి వెళ్లారు.